# గులాబీ జెండా ఎగురవేస్తాం



పాత మలక్‌పేట డివిజన్‌లో ఓటు వేసి గెలిపించాలని మహిళను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి



ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న యాకుత్‌పుర బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి



శంకర్‌నగర్‌లో నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మలక్‌పేట అభ్యర్థి అజిత్‌రెడ్డి

మలక్‌పేట, నవంబర్ 18 : అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెండ్లుగా పరుగులు పెట్టిస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి గెలిపించాలని బీఆర్ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన పాత మలక్‌పేట డివిజన్‌లోని శంకర్‌నగర్, పద్మానగర్ కాలనీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీచేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రతిఒక్కరూ బీఆర్ఎస్ పార్టీనే ఆదరిస్తారని అన్నారు. సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామ రక్ష అని, మలక్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్(గులాబీ) జెండా ఎగురటం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మత కల్లోలాలు, కొట్లాటలకు వేదికగా మారిన నగరం, నేడు అభివృద్ధిలో దూసుకెళ్తూ విశ్వనగరంగా గుర్తింపు పొందిందన్నారు.

### మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి..

తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టాలని, అందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్కసారి అవకాశమిస్తే మలక్‌పేట రూపు రేఖలు మార్చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కామేశ్, బీఆర్ఎస్ నాయకులు బాబు సుదర్శన్, చౌకి రాజేశ్ పటేల్, ప్రవీణ్ గుప్తా, టిన్నుసింగ్, చుక్క కృష్ణ, నర్సింగ్, రహమాన్, వెంకటేష్, జగ్జీత్‌సింగ్, సరిత పాల్గొన్నారు.

మాదన్నపేట, నవంబర్ 18 : యాకుత్‌పురలో బీఆర్ఎస్ విజయం తథ్యమని యాకుత్‌పుర ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి అన్నారు. శనివారం కుర్మగూడ డివిజన్‌లో మాదన్నపేట, భరత్ నగర్, ఉప్పర్‌బస్తీలో ప్రచారంలో పాల్గొన్నారు. సామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాత నగరంలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, దళితబంధు పథకాలు అర్హులకు అందజేశామని అన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే తమ విజయానికి సోపానాలని, యాకుత్‌పురను మరింత అభివృద్ధి చేయడానికి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్ రెడ్డి, నాయకులు మైల్‌కోల్ మహేందర్ రెడ్డి, చింతల శ్రీనివాస్, దర్శనం నర్సింగ్‌రావు, లక్ష్మయ్య, శివ, సురిగే అనిత, మాధవి బెల్లం ప్రచారంలో పాల్గొన్నారు.



చంపాపేట డివిజన్‌లో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, తదితరులు

### కాంగ్రెస్‌వి.. ఆచరణకు సాధ్యం కాని హామీలు

చంపాపేట, నవంబర్ 18: కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ఆచరణకు సాధ్యపడని పథకాలే అధికంగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. శనివారం బైరామల్‌గూడ, సాయినగర్ కాలనీ, లక్ష్మీగణేశ్ నగర్, దుర్గానగర్, మాధవనగర్, పలు కాలనీల్లో బీఆర్ఎస్ నేతలు నల్ల రఘుమారెడ్డి, బసిగూడెం జంగారెడ్డి, గోగిరెడ్డి అంజిరెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, వింజమూరి రాఘవాచారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా చేపట్టిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, చేగోని మల్లేశ్‌గౌడ్, చందుయాదవ్, మేక సురేందర్ రెడ్డి, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని శివదీక్ష స్వాముల ప్రచారం



ఎన్జీవోస్ కాలనీ వివేకానంద పార్కులో ఓటు అభ్యర్థిస్తున్న సతీశ్‌గౌడ్, శివ మాలధారణ స్వాములు

వనస్థలిపురం, నవంబర్ 18: బీఆర్ఎస్‌కు ఓటు వేసి సుధీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీశ్‌కుమార్ గౌడ్ కోరారు. శనివారం ఉదయం శివ దీక్ష మాలధారణ స్వాములు పార్కుల్లో ప్రచారం నిర్వహించారు. వాకర్లను కలిసి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడు సీఎం కేసీఆర్ అన్నారు. ప్రశాంతమైన రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఎల్బీనగర్‌లో వేల కోట్లతో అభివృద్ధి చేసిన నాయకుడు సుధీర్‌రెడ్డి అన్నారు. ఆయనను అందరూ ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్న దీక్షదారణ స్వాములతో కలిసి సుధీర్‌రెడ్డికి మద్దతు తెలుపుతామన్నారు.



ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్, భరత్‌నగర్, కాలనీల్లో ప్రచారంలో పాల్గొన్న ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## అన్నివర్గాల అభివృద్ధికి కృషి



అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఎంఐఎం మలక్‌పేట నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలతో కలిసి పాత మలక్‌పేట డివిజన్‌లోని తీగలగూడ, బంజారాబస్తీ, గంగా టవర్స్, అఫ్జల్‌నగర్, వాహెద్‌నగర్ కాలనీల్లో ఆయన ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **- మలక్‌పేట, నవంబర్ 18**



పాతనగరంలో ఎంఐఎం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎంఐఎం యాకుత్‌పుర ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్ హుసేన్ అన్నారు. శనివారం కుర్మగూడ డివిజన్, సంతోష్‌నగర్, రైన్‌బజార్ డివిజన్లలో ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం యాకుత్‌పుర ఇన్‌చార్జి యాసర్ ఆరాఫత్ , సంతోష్‌నగర్ కార్పొరేటర్ ముజఫర్ హుసేన్, కార్పొరేటర్లు సమీనాబేగం, నాయకులు షర్పత్, షేబాజ్ పాల్గొన్నారు. **- మాదన్నపేట, నవంబర్ 18**

### ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




ఓటు హక్కు వినియోగంపై ఓటర్లకు వివరిస్తున్న జీహెచ్ఎంసీ ప్రాజెక్టు అధికారిని రాధారాణి

బండ్లగూడ, నవంబర్ 18: ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని మెరుగైన భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ప్రాజెక్టు అధికారిని రాధారాణి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో పలువురు ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటర్లు తమ ఓటును సమర్థవంతమైన నాయకుడిని ఎంచుకొని వినియోగించుకోవాలన్నారు. తద్వారా అనేక అభివృద్ధి పనులను జరుగుతాయని వివరించారు. ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ఓటర్ స్లిప్పుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

బండ్లగూడ, నవంబర్ 18: ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ శరత్ చంద్ర తమ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం నుంచి ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు కమిషనర్ శరత్‌చంద్ర ఓటరు స్లిప్‌ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటరు లిస్టులో ఉన్న పేర్లను గుర్తించి వారికి ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయాలన్నారు. అక్కడ ఓటరు లేకుంటే పకికంటి వారితో అడిగి సమాచారం తెలుసుకొని ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు.



ఓటరు స్లిప్‌ల పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తున్న బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర